క్లుప్తంగా

సాయుధ పోరాట యోధుల స్ఫూర్తితో ఉద్యమిస్తాం

ఆర్మూర్‌టౌన్: పేదలకు భూమి దక్కే వరకు సాయుధ పోరాట యోధుల స్ఫూర్తితో ఉద్యమాన్ని కొనసాగిస్తామని సీపీఎం పార్టీ ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్ అన్నారు. పట్టణంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ సాయుధ పోరాట సదస్సు నిర్వహించారు. ప్రజలు తమ హక్కుల కోసం ప్రజావ్యతిరేక ప్రభుత్వాలపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. నాయకులు కొండ గంగాధర్, సాయిలు, కుల్దీప్‌శర్మ, అశోక్, నర్సయ్య, రషీద్ పాల్గొన్నారు.

ట్యాంక్‌బండ్‌పై తెలంగాణ వీరుల విగ్రహాలు ఏర్పాటు చేయాలి

రుద్రూర్: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరుల విగ్రహాలను ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని కోటగిరి మండల సీపీఐ కార్యదర్శి విఠల్‌గౌడ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం వారు జాతీయ జెండా ఎగుర వేశారు. సాయుధ పోరాటంలో ప్రధాన పాత్ర పోషించిన రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, బొమ్మగాని ధర్మబిక్షం విగ్రహాలను ట్యాంక్‌బండ్‌పై పెట్టాలన్నారు. నాయకులు నల్లగంగాధర్, బుడాల రాములు పాల్గొన్నారు.

సెప్టెంబర్17 ముమ్మాటికీ విద్రోహ దినమే

బోధన్: సెప్టెంబర్ 17 విలీనం, విమోచనం కాదు, ముమ్మాటికీ తెలంగాణకు విద్రోహ దినమని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ డివిజన్ సహాయ కార్యదర్శి మల్లేష్ అన్నారు. పట్టణంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరవీరులను స్మరిస్తూ ఘనంగా నివాళులు అర్పించారు. నాయకులు పడాల శంకర్, నాగమణి, బీపాషా బేగం, ఈర్ష ద్,రవి, వైద్యనాథ్, మైనిక, అరుణ ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బాల్కొండ కళాశాలలో హిస్టరీ, పొలిటికల్ సైన్స్ సబ్జెక్టుల బోధనకు అతిథి అధ్యాపక పోస్టుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ వేణు ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులు బుధవారం మధ్యాహ్నం కళాశాలలో నిర్వహించే డెమో, ఇంటర్వ్యూలకు హాజరుకావాలని తెలిపారు.

క్రీడా దుస్తుల వితరణ

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రిటైర్డు ఎంఈవో రవీందర్ మంగళవారం క్రీడాదుస్తులను వితరణ చేశారు. హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నందిపేట్(ఆర్మూర్): వెల్మల్ గ్రామానికి చెందిన అవుసలి నవీన్ అనారోగ్యానికి గురయ్యాడు. అతడికి వైద్య చికిత్స కోసం తన చిన్ననాటి మిత్రులు (1999–2000 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు) మంగళవారం రూ. 45వేలు అందించారు.
మాక్లూర్: మండలంలోని బోర్గాం (కే) గ్రామానికి చెందిన దేశెట్టి శ్రీకాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. అతడికి వైద్య చికిత్స కోసం మీకోసం మేము స్వచ్ఛంద సంస్థ సభ్యులురూ. 10వేల చెక్కును అందజేశారు.

కౌన్సిలర్‌పై చర్యలు తీసుకోవాలి

ఆర్మూర్‌టౌన్: ప్రభుత్వ ఆస్తికి నష్టం కల్గించిన 36వ వార్డు కౌన్సిలర్ రమేష్‌పై చర్యలు తీసుకోవాలని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ జీవీ నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. మున్సిపల్‌కు చెందిన నూతన ఆటో ట్రాలీ అద్దాలను రమేష్ ధ్వంసం చేయగా మంగళవారం ఆయన ఆటోను పరిశీలించారు.



బోధన్‌లో సార్వజనిక్ గణేశ్ శోభాయాత్ర రథానికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి.. నిమజ్జన ఘాట్‌ను పరిశీలిస్తున్న అధికారులు


ఎడపల్లిలో గణేశ్ శోభాయాత్ర నిర్వహిస్తున్న గ్రామస్తులు

గణపయ్యా.. వెళ్లిరావయ్యా!


రుద్రూర్ వినాయక శోభాయాత్రలో ప్రత్యేకార్షణగా నిలిచిన గడ్డి ఏనుగు


బోధన్‌లో శ్రీ సార్వజనిక్ గణేశ్ శోభాయాత్రలో బ్యాండ్ చప్పుళ్ల మధ్య నృత్యం చేస్తున్న యువకులు


మోర్తాడ్‌లో తోపుడు బండిపై వినాయకుడి ఊరేగింపు నిర్వహిస్తున్న యువకులు

గణపతి బప్ప మోరియా.. జైబోలో గణేశ్ మహరాజ్‌కీ జై అంటూ ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాలోని అన్ని మండలాలు, గ్రామాలు మార్మోగాయి. నవరాత్రులు పూజలు అందుకున్న వినాయకుడికి నిమజ్జనం కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. పలు మండలాలు, గ్రామాల్లో మంగళవారం నిమజ్జన శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. శోభాయాత్రలో యువకులు నృత్యాలు, మహిళల కోలాటం, భజనలు ఆకట్టుకున్నాయి. అంతకు ముందు భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గణపయ్యా.. వెళ్లిరావయ్యా అంటూ స్థానికంగా ఉన్న చెరువులు, బావులలో విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా చెరువులు, బావుల వద్ద అధికారులు బందోబస్తు ఏర్పాటు చేశారు. నందిపేట మండలం ఉమ్మెడ గోదావరి తీరాన వినాయక నిమజ్జనం చేసేందుకు జిల్లా కేంద్రం నుంచి భారీ సంఖ్యలో విగ్రహాలు తరలివచ్చాయి. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి ఉమ్మెడ బ్రిడ్జి ప్రాంతం వద్ద నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

– సాక్షి నెట్‌వర్క్


రుద్రూర్‌లో..



బోధన్ పట్టణంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు.. శోభాయాత్రలో నృత్యాలు చేస్తున్న యువతులు



ఆర్మూర్‌లోని గూండ్ల చెరువు వద్ద నిమజ్జనాన్ని పరిశీలిస్తున్న అధికారులు.. పూజలు నిర్వహిస్తున్న భక్తులు



సాలూరలో వినాయకుడి శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు.. మహిళల కోలాటం


రెంజల్‌లో..


వేల్పూర్‌లో..


మామిడిపల్లిలో క్షీరాభిషేకం చేస్తున్న నేతలు

తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకం

సాక్షినెట్‌వర్క్: రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహం కోసం ఏర్పాటు చేసిన స్థలంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని పెట్టడంపై బీఆర్‌ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈమేరకు ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోని పలు మండలాలు, గ్రామాల్లో మంగళవారం పార్టీ నేతలు, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు తెలంగాణ తల్లి విగ్రహాలకు క్షీరాభిషేకం చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రాగానే రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తొలగించి ఆ స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తామని నాయకులు ప్రతిజ్ఞ చేశారు. సోనియా గాంధీ ఆశీస్సుల కోసమే రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారని కాంగ్రెస్ నేతలనుద్దేశించి ఎద్దేవా చేశారు.


బోధన్‌లో..

ఘనంగా ప్రధాని మోదీ జన్మదిన వేడుకలు


జానకంపేటలో జీపీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న బీజేపీ నేతలు

ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో మంగళవారం ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదిన వేడుకలను బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా మండలాలు, గ్రామాల్లో పార్టీ నేతలు సామాజిక సేవాకార్యక్రమాలు నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదానాలు నిర్వహించారు. పలు గ్రామాల్లో కేక్ కట్ చేసి, సంబురాలు చేసుకున్నారు. – సాక్షి నెట్‌వర్క్


నందిపేటలో పూజలు చేస్తున్న బీజేపీ నాయకులు

వైభవంగా విశ్వకర్మ జయంతి

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో మంగళవారం విశ్వకర్మ జయంతిని విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా నియోజకవర్గాల్లోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విశ్వకర్మ భగవానుడి చిత్రపటం ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. పలువురు సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ.. విశ్వకర్మను పురాణాల్లో దేవతల శిల్పిగా, వాస్తుశిల్పిగా సూచిస్తున్నాయని తెలిపారు. పలు గ్రామాల్లో సంఘ ప్రతినిధులు ర్యాలీ నిర్వహించారు. అలాగే అన్నదానాలు ఏర్పాటు చేశారు.


పిప్రిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు



నందిపేటలో విశ్వకర్మ చిత్రపటం వద్ద పూజలు నిర్వహిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు.. రుద్రూర్‌లో..


హాసకొత్తూర్‌లో..

పౌష్టికాహారంపై అవగాహన

డొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని గాదేపల్లి ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం పోషణ మాసంలో భాగంగా కిశోర బాలికలకు పౌష్టికాహారంపై అంగన్‌వాడీ సిబ్బంది అవగాహన కల్పించారు. కౌమర దశలో ఉన్న బాలికలు ఐరన్ సమృద్ధిగా ఉండే ఆకుకూరలు, పండ్లు, చేపలు, గుడ్లు, మిల్లెట్లు తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ టీచర్ కళావతి, పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాస్, తదితరులున్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 – ఉత్సవం (తెలుగు) - 12.30, 6.30, భలే ఉన్నాడే (తెలుగు) - 3.30, 9.30
స్క్రీన్-2 – ఎఆర్‌ఎం (3డీ తెలుగు)-12.50 7.05, 35 : చిన్నకథ కాదు (తెలుగు) - 4.00 10.15
స్క్రీన్-3 – మత్తు వదలరా-2(తెలుగు)-12.15 3.15 6.15 9.15
స్క్రీన్-4 – సరిపోదా శనివారం- 12.30, 6.40, 10.15, కళింగ(తెలుగు)-4.05

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతాపషియన్) నిజామాబాద్

స్క్రీన్-1 35 చిన్నకథ(తెలుగు)-10.10 సరిపోదా శనివారం(తెలుగు)- 12.55, 7.15,10.25
స్క్రీన్-2 గ్రేటెస్ట్(తెలుగు)-10.00,7.10,10.35 35: చిన్నకథ(తెలుగు)-1.30,4.20
స్క్రీన్-3 గ్రేటెస్ట్(తెలుగు)-12.40 4.10 35 చిన్నకథ(తెలుగు)- 7.40 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 35-చిన్నకథ(తెలుగు)-12.30 సరిపోతు శనివారం -3.35,10.30 స్త్రీ-2(హిందీ)-7.10
స్క్రీన్-2 ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్(తెలుగు)- 10.30,2.15,6.00,9.45
స్క్రీన్-3 ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్(తెలుగు)-12.15 35-చిన్నకథ -4.00,7.05,10.10
స్క్రీన్-4 స్త్రీ-2(హిందీ)-1.10 ,4.25,10.15 స్పీడ్-220(తెలుగు)-7.40

లలితామహాల్ సరిపోదా శనివారం(తెలుగు)
దేవి ది గోట్(తెలుగు)
నటరాజ్ గబ్బర్‌సింగ్(తెలుగు)
విజయ్ చిన్నకథ (తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	160
	(కిలోకు)	లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,400	వెండి (కిలో)	88,000
22 క్యారెట్స్	68,635		

– నిజామాబాద్ బిజినెస్

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

నిజాం రజాకర్ల నుంచి తెలంగాణకు విముక్తి కలిగిన సందర్భంగా మంగళవారం ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లోన్ని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17ను ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహించారు. ఈసందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, కాంగ్రెస్ కార్యాలయాల్లో అధికారులు, నాయకులు ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే బీజేపీ నేతలు తెలంగాణ విమోచన దినోత్సవంగా పేర్కొంటూ.. జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

– సాక్షి నెట్‌వర్క్


డొంకేశ్వర్ తహశీల్దార్ కార్యాలయంలో..


ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో..


బోధన్ మున్సిపల్ కార్యాలయంలో..


రెంజల్ ఎంపీడీవో కార్యాలయంలో..


ఎడపల్లి తహసీల్దార్ కార్యాలయంలో..




బోధన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న సబ్ కలెక్టర్ వికాస్ మహతో.. నందిపేట ఎంపీడీవో కార్యాలయంలో.. మాక్లూర్‌లో..


రుద్రూర్ మండల కేంద్రంలో..


వర్ని మండల కేంద్రంలో..


ముప్కాల్ మండల కేంద్రంలో..


సాలూర సొసైటీ ఆవరణలో..


ఆర్మూర్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు


నందిపేటలో..


బాల్కొండ మండల కేంద్రంలో..


మోర్తాడ్‌లో..